క్లుప్తంగా

సన్మానం



రఘునాథపల్లి: మండలంలోని జాఫర్‌గూడెం హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన శాగ కైలాసంను స్నేహితులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ డిప్యూటీ డైరెక్టర్ పెరవలి మోహన్, మురళి, మేకల నరేందర్‌లు మంగళవారం ఖిలాషాపూర్ గ్రామంలో కైలాసం దంపతులను సన్మానించారు.

రాజశేఖర్‌రెడ్డికి..



బచ్చన్నపేట: మండల కేంద్రానికి చెందిన మున్సిపల్ కమిషనర్ చిమ్ముల రాజశేఖర్‌రెడ్డిని మండల నాయకులు శాలువాలతో మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన చిమ్ముల అరుణ, మల్లారెడ్డిల కుమారుడైన రాజశేఖర్‌రెడ్డి గ్రూప్–1 ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించి మున్సిపల్ కమిషనర్‌గా ఎంపిక కావడం గర్వకారణమన్నారు. రాజశేఖర్‌రెడ్డిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానం

జనగామ రూరల్: స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం టీజీబీ ఆధ్వర్యంలో ఆర్డీఓ ఆఫీస్ ఎదురుగా చమన్ పార్క్‌లో శ్రమదానం నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేసి పిచ్చి చెట్లను తొలగించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, టీజీబీ మేనేజర్ వినోద్ కుమార్, ప్రశాంత్ కుమార్, భరత్ కుమార్, అనిల్ గౌడ్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యం కావాలి

కొడకండ్ల: స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధమై బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కేసీఆర్ హయంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలపర్చే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి మండలంలో సత్తా చాటాలని అన్నారు. గాంధీనాయక్, రాము, వెంకటేశ్వర్‌రావు, సోమరాములు, రాజిరెడ్డి, కృష్ణమూర్తి, అమరేందర్‌రెడ్డి, వెంకటనారాయణ, మహేష్, వీరస్వామి పాల్గొన్నారు.

రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక



దేవరుప్పుల: మండల కేంద్రంలోని రజక సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా రెడ్డిరాజుల అబ్బసాయిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలోని రజక సంఘం సామూహిక భవనంలో జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా బోనగిరి యాదగిరి, కార్యదర్శిగా రెడ్డిరాజుల శ్రీకాంత్, సహాయక కార్యదర్శిగా రెడ్డిరాజుల అశోక్, కోశాధికారిగా రెడ్డి రాజులు నర్సయ్యతోపాటు 27 మంది సభ్యులతో కొత్త కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రెడ్డి రాజుల యాదగిరి, రమేశ్, భిక్షపతి, సోమయ్య, సత్తయ్య, మల్లయ్య, బోనగిరి వెంకన్న,యాకస్వామి, రెడ్డి రాజుల యాదయ్య, కిష్టయ్య, బోనగిరి శీను, కిరణ్ పాల్గొన్నారు.

బీజేపీ మండల నూతన కమిటీ..

పాలకుర్తి టౌన్: బీజేపీ మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ మండల సమావేశంలో నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా కనకమోజుల రాణప్రతాప్, మామిండ్ల వెంకన్న, కోడిశాల యాదగిరి, పబ్బ సంతోష్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల దేవరాజ్, పెనుకొండ సోమేశ్వర్, పూజారి రమేష్, కార్యదర్శులుగా గణగణ రాజు, బోనగిరి శ్రీనివాస్, గాదరి కాంతమ్మ, ఈర్ల రాజు, కోశాధికారిగా బాలగాని మహేష్ ఎన్నికయ్యారు.

ట్రాన్స్‌కో లైన్‌మన్ మృతి


జలేందర్‌రెడ్డి (ఫైల్)

బచ్చన్నపేట: మండల కేంద్రంలో ట్రాన్స్‌కో లైన్‌మన్‌గా పని చేస్తున్న మెతుకు జలేందర్‌రెడ్డి (45) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. మృతుడు జలేందర్‌రెడ్డిది సిద్దిపేట జిల్లా దూల్మిట మండలం జాలపల్లి గ్రామం. జలేందర్ మృతితో పలువురు సంతాపం వ్యక్తం చేశారు. మృతునికి భార్య శ్రీలత, కుమారుడు, కూతురు ఉన్నారు.

ఆధ్యాత్మికత వైపు యువత

● పెరుగుతున్న భక్తిభావం


పాలకుర్తి: దుర్గామాత విగ్రహం వద్ద పూజల్లో మాలధారులు

పాలకుర్తి టౌన్: ఇటీవల కాలంలో యువత ఆధ్యాత్మిక దారిలో నడుస్తోంది. విజయదశమి పురస్కరించుకొని మండంలో పలు యూత్ క్లబ్‌ల ఆధ్వర్యంలో పలువురు భవాని మాలధారణ వేసి, తొమ్మిది రోజులపాటు నిష్ఠతో గడుపుతున్నారు. ముఖ్యంగా యువత భక్తిభావంతో ఆధ్యాత్మికతను పెంపొందించుకునే ప్రయత్నం చేయడం శుభ పరిణామం.

గట్టి సంకల్పంతోనే ..



భవాని మాల ధరించడం ఇది మూడో సారి. మాల ధారణ సమయంలో అనేక నియమాలు పాటించాలి. అప్పుడే మనకు మంచి జరుగుతుంది. నిష్ఠతో, భక్తితో ఉండకపోతే పరిణామాలు వేరుగా ఉంటాయి. గట్టి సంకల్పం ఉన్నవారే దీక్ష చేయాలి.

– కమ్మగాని నాగరాజు, యువచైతన్య యూత్, పాలకుర్తి

చండికా అమ్మవారి సన్నిధిలో మాల విరమణ



మాలధారణతో ప్రశాంతత లభిస్తుంది. భక్తిభావం పెరుగుతుంది. తొమ్మిదిరోజుల పాటు నిష్ఠతో గడిపి దసరా తదుపరి పాలకుర్తి సోమేశ్వరాలయంలో చండికా అమ్మవారి సన్నిధిలో మాల విరమణ చేస్తాం. ఇలా అందరం ఒక చోట గడపడం వల్ల ఐక్యత, స్నేహం పెంపునకు దోహదపడుతుంది. ఇది ఫ్యాషన్ కోసం చేసేది కాదు.

– అభిలాష్, యువ చైతన్య యూత్, పాలకుర్తి

సద్దుల బతుకమ్మ వేడుకలు


జనగామ రూరల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


దేవరుప్పుల: బతుకమ్మ విజేతలకు బహుమతి అందజేస్తున్న ప్రీతిదయాల్


బతుకమ్మలతో మహిళలు

జనగామ రూరల్: మండలంలోని పెంబర్తి గ్రామంలో మంగళవారం ప్రజలు సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో మహిళలు బతుకమ్మ ఆట ఆడారు. అనంతరం వాయినాలు ఇచ్చిపుచ్చు కుని, బతుకమ్మను నిమజ్జనం చేశారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

దేవరుప్పుల: తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అని ప్రముఖ స్త్రీవైద్యనిపుణులు ప్రీతిదయాల్ అన్నారు. సోమవారం రాత్రి సీతారాంపురంలో స్థానిక హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో తలపెట్టిన మహిళలకు సద్దుల బతుకమ్మ పోటీలు నిర్వహించగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన పుప్పాల సుగుణమ్మ, నిమ్మల సుధ, దుక్కిడి లావణ్యలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ అంబటి యాకన్న, సంయుక్త కార్యదర్శులు అనంతుల శివకుమార్, పుప్పాల సోమేశ్వర్, బస్వ నాగరాజు, మల్లేష్, దొడ్డి మహేష్, సమ్మయ్య, మల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక సమావేశం

తరిగొప్పుల: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ అధ్యక్షుడు పండుగ కనుకయ్య అధ్యక్షతన మంగళవారం మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి జెడ్పీటీసీ, ఎంపీపీ అభ్యర్థుల పేర్లను పరిశీలించారు. జెడ్పీటీసీ కోసం ఇద్దరు, ఎంపీపీ కోసం నలుగురు అభ్యర్థులను పరిశీలించి తుది జాబితా ఎంపిక కోసం డీసీసీ కార్యాలయానికి పంపించడం జరిగిందని యాదగిరి తెలిపారు. ప్రజాప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో పండుగ కనుకయ్య, బృంగి శివకుమార్, చిలువేరు సంపత్, కత్తుల సాయిరెడ్డి, మంద చంద్రయ్య, ఇంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ, కల్వరాజు, థామస్, పోషయ్య, పలుచాని రమేశ్, భీమానాయక్, శెట్టి సదయ్య, దాసు, బాషా, నరహరి, ముడికె సంపత్, ఎడ్ల నవీన్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం


రక్తదానం చేసిన భవానీ మాత భక్తులు

జనగామ రూరల్: పట్టణంలోని వీవర్స్‌కాలనీలో జాతీయ రక్తదాన వారోత్సవాలను పురస్కరించుకుని లయన్‌ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం పూర్వ రీజియన్ చైర్మెన్ లయన్ శ్రీరాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం భవానీ మాలధారులు 12 యూనిట్ల రక్తదానం చేశారు. బ్లడ్ బ్యాంకు డాక్టర్ కరుణాకర్ రాజు ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. పిల్లమరి ఉదయ్, గుర్రం అనిల్, హరిగౌడ్, ఎనగందుల కృష్ణ, బిట్ల అనిల్, చిదురాల కృష్ణ, బొంతపల్లి నాగరాజు, భీమనాథం, హరీశ్, తౌటం సురేశ్, లయన్ బొంతపల్లి చిన్న, బుదారపు రమేశ్, గణేశ్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో లయన్ పూర్వ రీజియన్ చైర్మన్‌లు ఏనుగు నర్సిరెడ్డి, బిట్ల నాగేంద్రబాబు, రక్తనిధి వైద్యులు మోర్తాల దివ్య, సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వైభవంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం భక్త జనసందోహం నడుమ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు–కిరణ్మయి దంపతుల ఆధ్వర్యంలో అష్టదళ పాద పద్మారాధన పూజ నిర్వహించారు. అర్చకులు రవీందర్ శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈఓ లక్ష్మీప్రసన్న, సూపరింటెండెంట్ వెంకయ్య, ధర్మకర్తలు పుల్యాల నారాయణరెడ్డి, చల్ల వెంకటరమణాదేవి, వీరన్న, కృష్ణ, కుర్ర వసంత, హరిశంకర్, భక్తులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాజు


సీపీఎంలో చేరిన కార్యకర్తలు

జఫర్‌గఢ్: స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు పార్టీ సత్తా చాటాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు కోరారు. మండలంలోని కూనూర్ గ్రామంలో రాయపురం భిక్షపతి అధ్యక్షతన పార్టీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజు హాజరై మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజా ఉద్యమాలను సీపీఎం నడిపిందన్నారు. అన్ని రాజకీయ పార్టీల విధానాలను ప్రజలు చూశారని, వారి పాలనలో విసుగు చెందిన ప్రజలు ఎర్రజెండా వైపు ఆలోచనలు చేయాలన్నారు. అప్పుడే పేదల బతుకులు బాగుపడుతాయన్నారు. అనంతరం వివిధ పార్టీల నుంచి పలువురు సీపీఎంలో చేరారు. వారికి రాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, శాగ యాదగిరి, సకినాల కొమురయ్య, మున్వర్‌పాష, బైకాని రాజు, ఓరుగంటి కుమార్, కనకయ్య, సతీశ్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి


క్రికెట్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో శ్రీనివాస్

బచ్చన్నపేట: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పోచన్నపేట గ్రామానికి చెందిన నాయకుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసికోల్లాసం లభిస్తుందన్నారు. క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేస్తామన్నారు. కంసాని మహేందర్‌రెడ్డి, జూకంటి కిష్టయ్య, గూడ సిద్దారెడ్డి, చింతపండు బాలకృష్ణ, ఫిరోజ్, అయిలయ్య, తుప్పతి బాస్కర్, బాలచందర్, సోమిరెడ్డి, నిర్వాహకులు పాల్గొన్నారు.

‘స్థానికం’లో సీపీఐ జెండా ఎగరాలి


రఘునాథపల్లి: మాట్లాడుతున్న యాదగిరి

రఘునాథపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ జెండా ఎగరాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏఎస్‌ఆర్ గార్డెన్‌లో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కందుకూరు మల్లేష్ అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సంసిద్ధులుగా ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోరాటం చేసేది సీపీఐ మాత్రమే అని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు పలుల దానియేలు, ముప్పు ఎల్లయ్య, దామెర అబ్బయ్య, గుండ్ల మురళి, తూడి శ్రీనివాస్, పండుగ మల్లేష్, బిర్రు నాగేశ్వర్‌రావు, మడకంటి సోమన్న, భిక్షపతి, అంజయ్య, ప్రవీణ్, లక్ష్మి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: స్థానిక సంస్థల ఎన్నికల బరిలో సీపీఐ నిలుస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జూవారి రమేశ్ అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ మండల కమిటీ సమావేశాన్ని పెండ్యాల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఎండీ యాకుబ్‌పాష, మంద బుచ్చయ్య, ఎండీ జాఫర్, కూరపాటి చంద్రమౌళి, కలకోటి ప్రభాకర్, సాయిలు, యాకయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలి


కొడకండ్ల: ఎన్నికల నిబంధనలను వివరిస్తున్న ఎంపీడీఓ నాగశేషాద్రిసూరి

కొడకండ్ల: స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల నిబంధనలను తప్పక పాటించాలని ఎంపీడీఓ నాగశేషాద్రిసూరి కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవగాహన సదస్సును నిర్వహించి ఎన్నికల నియమావళి, నిబంధనలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై సమగ్రంగా వివరించారు. ఎంపీఓ ఇందిర, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సహకరించాలి


బచ్చన్నపేట: మాట్లాడుతున్న ఎంపీడీఓ మమతాబాయ్

బచ్చన్నపేట: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మండలంలోని పార్టీల నాయకులు సహరించాలని ఎంపీడీఓ మమతాబాయి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ నిబంధనలను పాటించాలన్నారు. ఎంపీఓ వెంకటమల్లికార్జున్, డిప్యూటీ తహసీల్దార్ రజిత, నాయకులు పాల్గొన్నారు.

మానవ అభివృద్ధికి పంచ పరివర్తన

● ప్రచార ప్రముఖ్ వేణుగోపాల్


దేవరుప్పుల: ఆర్‌ఎస్‌ఎస్ సమావేశంలో వేణుగోపాల్

దేవరుప్పుల: మానవ అభివృద్ధికి పంచ పరివర్తన కీలకంగా దోహదపడుతుందని విశ్వహిందు పరిషత్ వరంగల్ విభాగ్ ప్రచార ప్రముఖ్ వేణుగోపాల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విజయదశమి ఉత్సవాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం జెన్‌కో శాఖ ఘనంగా నిర్వహించింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్‌ఎస్‌ఎస్ సంస్థ సేవాభావంతో ప్రజలల్లో దాతృత్వం పెంపొందిస్తోందని, స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరస్యత, పౌర విధుల ఆచరణ వంటి కీలక ఐదు అంశాలు సమాజ మార్పునకు పునాది రాళ్లు అవుతాయన్నారు. కార్యక్రమంలో పెద్దాపురం వెంకటేశ్వశర్మ, తోటకూరి పాండుకృష్ణ, అప్పిడి సోమిరెడ్డి, హరిపరెడ్డి, అజయ్ కుమార్, సత్యనారాయణ, శివకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పంచ పరివర్తన ద్వారానే..

పాలకుర్తి టౌన్: పంచ పరివర్తన ద్వారానే సమాజ పరివర్తన సాధ్యమవుతుందని రిటైర్డ్ ఉపాధ్యాయుడు ముచ్చింతల ప్రసాద్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో శ్రీసోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం శత జయంతి విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్ భూరుగల రామచారి, ఒర్రె కుమారస్వామి, చిలుకమారి సోమేశ్వర్, స్వయం సేవకులు పాల్గొన్నారు.

జేబుదొంగను పట్టుకున్న పోలీసులు


వివరాలు వెల్లడిస్తున్న సీఐ, పక్కన ఎస్సై భరత్

జనగామ: జేబు దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను పట్టుకుని రిమాండ్‌కు పంపించినట్లు సీఐ సత్యనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఎస్సై భరత్‌తో కలిసి సీఐ మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా అమీర్‌పేట్‌కు చెందిన అమూరి వెంకటేశ్ జేబు దొంగతనాలకు పాల్పడే పాత నేరస్థుడన్నారు. గతంలో 2016 నుంచి 2020 వరకు హైదరాబాద్ గోషామహల్, చార్మినార్, బంజారాహిల్స్ పరిధిలోని షాప్‌లలో దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లాడన్నారు. 2020లో జైలు నుంచి బయటకొచ్చిన తర్వాత కూడా దొంగతనాలను కొనసాగించాడన్నారు. గత నెల 29వ తేదీన జనగామ ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో చోరీ చేస్తున్న క్రమంలో పోలీసులకు అనుమానం వచ్చి అదుపులోకి తీసుకున్నారన్నారు. నిందితుడి నుంచి రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. సీపీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డీసీపీ రాజమహేంద్ర నాయక్ సూచనలతో ఏసీపీ పండేరి చేతన్ నితిన్, సీఐ పర్యవేక్షణలో ఎస్సై భరత్ పోలీసు సిబ్బందితో వెంకటేశ్‌ను పట్టుకోవడం జరిగిందన్నారు. ప్రతిభ కనబరిచిన సీఐ, ఎస్సై కానిస్టేబుళ్లు బి.కర్ణాకర్, ఎస్ సాగర్, టి.రాజ్‌కుమార్, బి.కృష్ణలను సీపీ అభినందించారు.

దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు


జనగామ: ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


పాలకుర్తి టౌన్: శాంతినగర్‌లో అన్నదానంలో పాల్గొన్న భక్తులు


పాలకుర్తి టౌన్: పోచమ్మవాడలో ఉత్సవ మూర్తుల పల్లకీసేవ

బచ్చన్నపేట: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మంగళవారం దుర్గాదేవి అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలు మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

పెద్దమడూరులో..

దేవరుప్పుల: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్దమడూర్‌లో ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దుర్గమాతకు కుంకుమార్చన పూజల అనంతరం మహా అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఉత్సవ సమతి సభ్యులు, బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు దుబ్బ లక్ష్మి ప్రసన్న రాజశేఖర్ గౌడ్, పెద్దగౌని రాజు, కారుపోతుల సందీప్, గంగపురం రమేశ్, బుక్క రమేష్ , మాన్యపు భిక్షపతి, సంపత్, శీలం మహేందర్, శ్రీనివాస్, కోటేశ్వరరావు, సోమన్న, కాసాని సత్యనారాయణ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో, మండల కేంద్రంలోని దుర్గమాత మండపాల్లో మంగళవారం శ్రీదుర్గదేవి ఆలంకణలో అమ్మవారు భక్తులు దర్శనమిచ్చారు. పోచమ్మవాడలో భవాని మాత చౌదరి ఆధ్వర్యంలో పురవిధుల్లో ఉత్సవ మూర్తుల పలకీసేవ నిర్వహించారు. శాంతినగర్ క్రాంతి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు.


జనగామ: ఉప్పలమ్మ ఆలయంలో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు


పాలకుర్తి టౌన్: సోమేశ్వర ఆలయంలో..


బచ్చన్నపేట: నాగిరెడ్డిపల్లిలో పూజలు చేస్తున్న నిర్వాహకులు


దేవరుప్పుల: మొక్కులు చెల్లించుకుంటున్న మహిళలు

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహానికి అంత్యక్రియలు


అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఎస్సై, కార్యదర్శి

రఘునాథపల్లి: మండలంలోని గోవర్ధనగిరి శివారు మర్రికుంటలో ఐదు రోజుల క్రితం లభ్యమైన వ్యక్తి మృతదేహానికి జనగామ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో పంచనామ నిర్వహించి మంగళవారం అంత్యక్రియలు నిర్వహించినట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపారు. గత నెల 25న లభ్యమైన వ్యక్తి మృతదేహం ఆచూకి లభించక పోవడంతో జనగామ ఆస్పత్రిలో శవ పరీక్ష జరిపి గోవర్ధనగిరి శ్మశాన వాటికకు మృతదేహాన్ని తరలించి పంచాయతీ కార్యదర్శి బేతి త్రివేణి సమక్షంలో జేసీబీతో గుంత తీసి పూడ్చినట్లు ఎస్సై తెలిపారు.